# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 23 జూలై 2024 | పేజీలు 8


# వీధి వ్యాపారులను ఆదుకోండి..

# ప్రజావాణిలో దరఖాస్తు..

గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డికి బీజేపీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి..

జంట సర్కిల్లలోని స్ట్రీట్ వెండర్‌లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్..

మార్కెట్ స్థలం కేటాయించాలని కోరిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు చెంది శ్రీనివాస్.."




ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ చెంది శ్రీనివాస్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 22:** గాజురామారం సర్కిల్, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, మరియు మార్కెట్ స్థలం మంజూరు చేయాలని ప్రజావాణిలో జంట సర్కిల్‌ల కమిషనర్‌లకు భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా చెంది శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ జంట సర్కిల్‌ల పరిధిలో వందలాది మందిట్ స్ట్రీట్ వెండర్స్‌కి గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడంతో పలు విధాలుగా నష్టపోతున్నారని అన్నారు.. దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక నిరుపేద స్ట్రీట్ వెండర్స్ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.. తక్షణమే స్ట్రీట్ వెండర్స్‌కి గుర్తింపు కార్డులు మంజూరు చేయడానికి ప్రక్రియ ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తూ, వీరు వ్యాపారం నిర్వహించు కోవడానికి మార్కెట్ స్థలం కేటాయించాలని వినతి పత్రంలో తెలియ పరిచారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ గౌడ్, జ్యోతిరావు, సురేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్స్‌కు..!

# పునరావాస ఆర్థిక పథకం..!

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతులమీదుగా 11 మందికి రూ.5.5 లక్షలు పంపిణీ..**

- 26 మంది ట్రాన్స్ జెండర్స్‌కు ఐడి కార్డ్స్ జారీ చేసిన కలెక్టర్..!
- దీంతో రేషన్‌కార్డ్, ఇండ్ల మంజూరికి ఐడి కార్డ్లు దోహదపడుతాయన్న కలెక్టర్..
- జిల్లాలోని చైల్డ్‌కేర్ సంస్థల అనాథ చిన్నారులకు కుల భర్త్ సర్టిఫికేట్‌లు జారీచేసిన కలెక్టర్..
- 14 మండలాల తాసిల్దార్‌లు, మునిసిపల్ కమిషనర్‌ల సమన్వయంతో, కుల బర్త్ సర్టిఫికెట్స్..

-2 లో



ట్రాన్స్ జెండర్స్‌కి పునరావాస ఆర్థిక పథకం కింద కలెక్టర్ చెక్కులు పంపిణీ..



ప్రజావాణి ఫిర్యాదు అనంతరం మీడియాతో బీజేపీ నేతలు..

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో..!

# అవకతవకలను సరిదిద్దండి..!!

- బీజేపీ నేత ఆకుల సతీష్, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు..
- 2022 కు ముందు జేఎన్ఎన్‌యుఆర్‌ఎం, వాంబే, రాజీవ్ గృహకల్ప ఇండ్లపై అవకతవకలు..
- 2023లో 79 2-బిహెచ్‌కే ఇండ్లు తల్లీ కూతుర్‌లకి, భార్యభర్తలకు కేటాయింపుపై విచారణకు ఫిర్యాదు.
- వారిస్థానంలో నిజమైన లబ్ధిదారులను ఎంపికచేసి కేటాయించాలని కలెక్టర్‌ను కోరిన బీజేపీ..

-2 లో

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 22:** మేడ్చల్ జిల్లా పరిధిలో గతంలో (2022 కు ముందు) జేఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే గృహాలు, రాజీవ్ గృహకల్ప మరియు 2023లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని బీజేపీ నేత నిజాంపేట్ కార్పోరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో పత్రికా విలేఖరులతో బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. గృహ నిర్మాణ పథకం కింద ఇండ్లు పొందిన వారిలో, తల్లి కూతుర్లకి మరియు భార్యాభర్తలకి నిబంధనలకు వ్యతిరేకంగా కేటాయించడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.. 2023 సంవత్సరంలో 79 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో అవకతవకలపై వెంటనే విచారణ జరిపించి.. నిజమైన 79 లబ్దిదారులకి ఇండ్లను కేటాయించగలని ఫిర్యాదులో పేర్కొన్నారు.. గాగిల్లాపూర్, బౌరంపేట్‌లో నత్త నడకన జరుగుతున్న, డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి అర్హులకు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసిన బహదూర్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట్, కైసర్ నగర్ డబల్ బెడ్‌రూమ్‌లో స్థానిక ప్రజలకి 10 శాతం కేటాయించాలని పూర్తి ఆధారాలతో కలెక్టర్ గౌతమ్‌కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు..

# నష్టపోయిన రైతులను

# ఆదు కుంటాం

**ఇసుక మేటలు వేసిన ప్రతి ఎకరాకు 10 వేల పరిహారం**

**జీవాలకు 2 వేలు, పశువులకు 20 వేలు ఇస్తం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



-3 లో

**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఇవాళ అశ్వరావుపేట మండలంలోని పెద్ద చెరువుకు గండి పడిన ప్రాంతాన్నిమంత్రి పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువుకు గండి పడిందన్నారు. వరద నీరు భారీగా వస్తున్నప్పటికీ అధికారులు అంచనా వేయలేకపోయారని ప్రాజెక్టులోని మూడు గేటు ఇన్ టైంలో ఎత్తకపోవడం మూలంగానే ప్రమాదం జరిగిందని చెప్పారు. 400 ఎకరాల్లో వరద ఉధృతితో ఇసుక మేటలు వేసిందని, వాటిని తొలగించుకునేందుకు రైతులకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున చెల్లిస్తామని అన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన పశువు లకు ఒక్కొక్క దానికి రూ 20వేల రూపాయిలు పరిహారం, మేకలు గొర్రెలు ఒక్కొక్క దానికి రూ. 3వేలు పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. వరదల కారణంగా శిథిలావస్థకు చేరిన ఇండ్లు కూలిపోయిన

# ట్రాన్స్ జెండర్స్‌కు..! పునరావాస ఆర్థిక పథకం..!

## ట్రాన్స్ జెండర్స్‌కు ఐడి కార్డ్స్ జారీ..

ఈ విధంగా జిల్లాలోని అనేక మంది ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ సహకారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.. 26 మంది ట్రాన్స్ జెండర్స్‌కు ఐడికార్డ్స్ కూడా జారీ చేశారు.. వీటి ద్వారా సులువుగా రేషన్ కార్డు మరియు ఇండ్లు మంజూరు చేయడానికి దోహదపడతాయని తెలిపారు. తదుపరి మరింత మంది ట్రాన్స్ జెండర్స్‌ను గుర్తించి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు..





చైల్డ్‌కేర్ సంస్థల అనాథ చిన్నారులకు కుల, బర్త్ సర్టిఫికేట్‌లు అందజేసిన కలెక్టర్ గౌతమ్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 22:**పునరావాస ఆర్థిక పథకంలో భాగంగా ట్రాన్స్ జెండర్స్‌కు ఐడి కార్డ్‌లు, ఆర్థిక సహాయం..! జిల్లాలోని చైల్డ్‌కేర్ సంస్థల అనాథ చిన్నారులకు కుల,బర్త్ సర్టిఫికేట్‌లను మేడ్చల్ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు.. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్‌కు "ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం" కింద ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున, 100 శాతం సబ్సిడీ రుణం చెక్కులను 10 మందికి కలెక్టర్ గౌతమ్ చేతులమీదుగా అందజేశారు.. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలోని చైల్డ్‌కేర్ సంస్థల్లో అనాథలుగా ఉన్న చిన్నారులకు కుల ధృవీకరణ మరియు బర్త్ సర్టిఫికెట్‌లను కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే.. ట్రాన్స్ జెండర్స్ సంక్షేమంలో భాగంగా 2022 - 2023 ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున లబ్ధిదారులకు,10 మందికి ముందుగా అందజేసి నట్లు తెలిపారు.. అయితే జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులు ఎక్కువమంది ఉండడంతో 21 మందిని ఎంపిక చేయడం జరిగిందని.. దీనికిగాను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి చొరవ తీసుకొని జిల్లాకు అదనంగా నిధులు తెప్పించి అర్హులైన మిగతా 11 మందికి కూడా ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ. 5.5 వేల చెక్కులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.. ఇట్టి లోన్లు 100 శాతం సబ్సిడీతో వారికి చేయూత నందించి..! ఏదైనా వ్యాపారంతో ఆర్థికాభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు..

## చైల్డ్‌కేర్ సంస్థ అనాథ చిన్నారులకు కుల, బర్త్ సర్టిఫికేట్‌లు..

ఇదేవిధంగా జిల్లాలోని చైల్డ్‌కేర్ ఇనిస్టి ట్యూషన్.. సంస్థలోని అనాథ చిన్నారులు వారి చదువులకు ఆటంకాలు తలెత్తకుండా కలెక్టర్ పరిష్కారం చూపారు.. జిల్లాలోని 14 మండలాల అధికారులు, తాసిల్దార్‌లు మరియు మునిసిపల్ కమిషనర్‌ల సమన్వయంతో పిల్లలకు బర్త్ సర్టిఫికెట్‌లు, మరియు కుల ధృవీకరణ సర్టిఫికేట్‌లను మంజూరు చేయించి, కలెక్టర్ గౌతమ్ పోట్రు చేతులమీదుగా చిన్నారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.. ట్రాన్స్ జెండర్స్ మరియు చైల్డ్‌కేర్ ఇన్స్టిట్యూషన్ ఇన్చార్జ్ పర్సన్స్‌కి, మరియు జిల్లా సంక్షేమ అధికారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి(రెవెన్యూ), డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, బాల రక్ష భవం కోఆర్డినేటర్ నాగమణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండి ఇంతియాజ్ రహీం, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో..! అవకతవకలను సరిదిద్దండి..!!

## గత ప్రభుత్వంలో.. డబుల్ బెడ్‌రూమ్ అవకతవకలు..

మీడియాతో ఆకుల సతీష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీహెచ్ఎంసి చుట్టుపక్కల జీహెచ్ఎంసి నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లకి లబ్దిదారుల ఎంపిక పాదదర్శక ఉంటుందని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్, కేటీఆర్ ఈ తప్పులకు సమాధానం ఏం చెప్తారని ఆకుల సతీష్ ప్రశ్నించారు.. లబ్దిదారుల ఎంపిక కంప్యూటర్ ద్వారా ర్యాటిఫికేషన్ (ధృవీకరిస్తామని) చేసి ఎంపిక చేశామని గొప్పలు చెప్పుకున్న వీరు, లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరగటానికి బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉన్నట్లు ఆరోపించారు.. గతంలో హౌసింగ్ బోర్డ్ స్కీమ్ కింద డబుల్ బెడ్‌రూమ్‌లు పొందిన వారికి, ప్రస్తుతం మరో ఇళ్ళు కేటాయించడంపై ప్రజావాణి ద్వారా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు..మరోవైపు ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ లక్కీ డ్రాలో పొందడానికి అవకాశం ఉంది.. కానీ నాలుగు ఇండ్లలో రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం ఎలా సాధ్యమని బీజేపీ నేత ఆకుల సతీష్ ప్రశ్నించారు..

పెండ్లి కానీ అమ్మాయికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఏ విధంగా కేటాయించారని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తున్నామని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పేరుతో ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా, ఎంపిక విధానంలో కూడా లోపబోయిష్టంగా ఉండటమే అంటూ ఆరోపించారు..

## లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత ఏది..?

లబ్దిదారుల ఎంపిక అంతా పాదదర్శకంగా జరగలేదన్న విషయం..! ఈ కొద్దీ పాటి సమాచార సేకరణతో స్పష్టమవుతుందని పేర్కొన్నారు.. నిజాంపేట్, బాచుపల్లి, కైసర నగర్, దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ ఎంపికలో కులం కూడా తప్పుగా నమోదుగా చేయడం.. వారికే ఏ విధంగా లబ్దిదారులుగా ఎంపిక అయ్యారో తెలియదని ఆరోపించారు.. ముస్లింలు కూడా ఎస్సీ ఎస్టీ, బీసీలుగా పేర్కొంటూ ఇండ్ల కేటాయింపులు ఏ విధంగా జరిగాయని ప్రశ్నించారు.. దీనివల్ల నిజమైన వారికి అన్యాయం జరిగినట్టే కదా..! కావున డబుల్ బెడ్‌రూమ్‌ల ఎంపిక, లబ్దిదారుల జాబితా మరొకసారి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని..! నిజమైన లబ్దిదారులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.. నకిలీలను తొలగించి, నిజమైన లబ్దిదారులకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, అదేవిధంగా జిల్లా పరిధిలో అన్ని డబుల్ బెడ్ రూమ్‌లో కేటాయింపులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అర్హులైన వారికి అందజేయాలని కోరారు.. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ కుమార్, ముఖేష్, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా లోకల్‌బాడి.. అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా..

## సోమవారం బాధ్యతలు స్వీకరించి..! కలెక్టర్ గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు..



రాధికా గుప్తా ఐఏఎస్.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్..



మర్యాదపూర్వకంగా కలెక్టర్ గౌతమ్‌ని కలిసిన రాధికా గుప్తా..



అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అభినందనలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 22:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు అమెకు అభినందనలు తెలిపారు.. ఇంతకుముందు ఉన్న అభిషేక్ అగస్త్య బదిలీపై ఖమ్మం కార్పోరేషన్‌కి కమిషనర్‌గా వెళ్ళడంతో..! మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోకల్‌బాడీస్ నూతన అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. రాధికా గుప్తా 2021 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి.. ఇప్పటి వరకు హన్మకొండ జిల్లాలో లోకల్‌బాడి అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ఆమే సోమవారం మేడ్చల్ జిల్లాలో బాధ్యతలు చేపట్టారు..

# నష్టపోయిన రైతులను ఆదు కుంటాం

- మొదటి పేజి తరువాయి

ఇండ్లు బాధితులకు సర్వే అనంతరం సెప్టెంబర్ లోపు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తన తండ్రి పేర ఏర్పాటుచేసిన రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వరదలో చిక్కుకున్న పూరిగుడిసెలకు రూ 10,వేలు స్లాబ్ ఉన్న ఇండ్లకు 5వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పెద్ద చెరువుకు గండిపడటంలో అధికారులు తప్పు ఉన్నట్లు తెలిస్తే శిక్ష తప్పదని పేర్కొన్నారు. ఆయన వెంట అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు. ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# బీ అలర్ట్: 50 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం.. రెండో ప్రమాద హెచ్చరిక జారీ..

హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లో కూడా వానలు దంచి కొడుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు నదులకు వరద తాకిడి పెరిగింది. ఈ క్రమంలో భద్రాచలం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ఉపనదులు పొంగిపొర్లడంతో గోదావరికి వరద తాకిడి పెరిగింది. భద్రాచలం వద్ద గోదావరి నదిలో 50 అడుగుల నీటిమట్టం నమోదయింది. ఈ నేపథ్యంలో రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు అధికారులు. ఇంద్రావతి ప్రాణహిత ఉపనదుల నుండి భారీగా వరద నీరు గోదారిలో కలుస్తోందని సమాచారం. ఎగువనున్న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దిగువన ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీ వరద నీరు వచ్చి చేరుతోందని తెలిపారు అధికారులు. ప్రాజెక్టుకు చెందిన ఇరవై ఒక్క గేట్లను ఎత్తి నీటిని గోదావరిలోకీ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు అధికారులు.




సుమారు 11.50 లక్షల క్యూసెక్కుల వరద నమోదు అవుతుందిని, ఈరోజు రాత్రి 9 గంటలకు 51.20 అడుగులకు చేరుకుంటుందని సిడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి శాంతిస్తున్నట్టు కనిపించినప్పటికీ మంగళవారం రాత్రికి 53 అడుగులు దాటి ప్రవహించే అవకాశం ఉన్నట్లు కేంద్ర జల వనరుల సంఘం తెలిపింది.

## రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం...: కేంద్రమంత్రికి వివరించిన రేవంత్ రెడ్డి

**రాయితీని ఓఎంసీలకు చెల్లించే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి**

**రేవంత్ రెడ్డి వెంట భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అంతకుముందు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిసిన సీఎం**



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలో రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తోన్న విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వినియోగదారులకు ఇచ్చే రాయితీని ఓఎంసీలకు చెల్లించే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

**ప్రియాంకగాంధీని కలిసిన రేవంత్, భట్టివిక్రమార్క**

కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు కలిశారు. అంతకుముందు వీరు సోనియాగాంధీని కలిశారు. ఈ సందర్భంగా రుణమాఫీకి సంబంధించిన వివరాలను చర్చించారు.

## తెలంగాణలో వర్షాలు, వరదలపై సీఎస్ శాంతికుమారి సమీక్ష

- వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచన
- పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్న సీఎస్



**హైదరాబాద్ పెన్ పవర్:**వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, తెగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని, భద్రాద్రి, ములుగు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

# ఓటుకు నోటు కేసు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు షాక్.. విచారణ వాయిదా

**కేసు ట్రయల్ ను భోపాల్ కు మార్చాలని కోరిన జగదీశ్ రెడ్డి**

**సుప్రీంకోర్టులో జగదీశ్ రెడ్డి పిటిషన్ పై విచారణ**

**ట్రయల్ ను మార్చాల్సిన అవసరమేంటని ప్రశ్నించిన సుప్రీం బెంచ్**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు ట్రయల్ ను హైదరాబాద్ నుంచి మధ్యప్రదేశ్ లోని భోపాల్ కు మార్చాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఓటుకు నోటు కేసు ట్రయల్ ను భోపాల్ కు మార్చాల్సిన అవసరం ఏముందని జగదీశ్ రెడ్డి లాయర్లను బెంచ్ ప్రశ్నించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సీఎం అయితే కోర్టులు ఎలా ప్రభావితం అవుతాయని అడిగింది. దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులపై కేసులు నమోదైతే వాటిని పొరుగుదేశం పాకిస్థాన్ కు మార్చాలా? అంటూ సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి జగదీశ్ రెడ్డి లాయర్లు బదులిస్తూ.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం వల్ల ప్రాసిక్యూట్ చేసే ఏజెన్సీలు తమ అభిప్రాయం, వాదన మార్చుకునే అవకాశం ఉందని వివరించారు. కేసులో కీలకమైన ఆధారాలను తారుమారు చేయవచ్చని, సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ కు రిజాయిండర్ వేసేందుకు తమకు సమయం కావాలని జగదీశ్ రెడ్డి లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సుప్రీం ధర్మాసనం.. ఓటుకు నోటు కేసు విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది.

# కావడి యాత్రపై యూపీ, ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే


**ప్రతి ఏటా శ్రావణ మాసంలో శివభక్తుల కావడి యాత్ర**

**పవిత్ర గంగా జలాలు కావిళ్లలో స్వస్థలాలకు తరలింపు**

**వివాదాస్పద ఆదేశాలు జారీ చేసి ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు**

**కావడి యాత్ర మార్గంలో హోటళ్ల వెలుపల యజమానుల పేర్లు ప్రదర్శించాలని స్పష్టీకరణ**

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతి సంవత్సరం శివ భక్తులు పవిత్ర గంగా నదీ జలాలను కావిళ్లపై మోసుకుంటూ స్వస్థలాలకు తీసుకెళుతుంటారు. ప్రతి ఏడాది ఈ కావడి యాత్రను శ్రావణ మాసంలో చేపడుతుంటారు.
అయితే, కావడి యాత్ర సాగే మార్గంలో రోడ్డు పక్కన ఉండే హోటళ్లు, ధాబాలు, తోపుడు బళ్ల ముందు వాటి యజమానుల పేర్లు, వ్యక్తిగత వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలంటూ యూపీ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి. అయితే, ఈ ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి.
ఇది భారత సంస్కృతిపై దాడి చేయడమేనంటూ కాంగ్రెస్ ధ్వజమెత్తింది. సదరు హోటల్ లో ఏ ఆహారం దొరుకుతుందో బోర్డు పెడతారు కానీ, యజమాని పేరు, వ్యక్తిగత వివరాలు ఎవరూ ప్రదర్శించరని ఆగ్రహం వ్యక్తం చేసింది.
దీనిపై ఆయా రాష్ట్రాల పోలీసులు ఏమంటున్నారంటే... కావడి యాత్రలో పాల్గొనేవారు ఎక్కడ శాకాహారం దొరుకుతుందో సులభంగా గుర్తించేందుకే ఈ నిబంధన తీసుకువచ్చినట్టు చెబుతున్నారు.



ఈ నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. పిటిషనర్లు తమ వాదనలు వినిపిస్తూ... మనం ఎక్కడైనా బయట భోజనం చేయడానికి వెళితే.. ఏం తినాలనుకుంటున్నామో దానికి సంబంధించిన వివరాలనే కోరుకుంటామని, ఎవరు మనకు వడ్డిస్తున్నారో తెలుసుకోవాలని ఎవరూ అనుకోరని తెలిపారు. వ్యక్తుల గుర్తింపును బట్టి వారిని దూరం పెట్టే ఉద్దేశంతోనే ఈ ఆదేశాలు ఇచ్చినట్టు స్పష్టమవుతోందని పిటిషనర్లు కోర్టుకు వివరించారు.
ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ స్పష్టం చేశారు. ఇలాంటి ఆదేశాలకు చట్టబద్ధత ఉండదని, ఇటువంటి ఆదేశాలు జారీ చేయాలని ఏ చట్టం చెబుతోందని మరో న్యాయవాది ప్రశ్నించారు.
ఇరువైపులా వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం... ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. ఎక్కడైనా గానీ హోటళ్ల వద్ద ఆహార పదార్థాల వివరాలను మాత్రమే ప్రదర్శిస్తారని, యజమానుల పేర్లు కూడా ప్రదర్శించాల్సిన అవసరం ఏముందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# : వేగంగా క్షీణిస్తున్న నీటి వనరుల్లోని ఆక్సిజన్!..

# ఈ పరిణామం దేనికి దారితీస్తుంది?

### భూమిపై నీరు వేగంగా తరిగిపోతోందన్న అమెరికా శాస్త్రవేత్తల నూతన అధ్యయనం

### భూగ్రహంపై ప్రాణ వ్యవస్థకు అతిపెద్ద ముప్పుగా హెచ్చరించిన శాస్త్రవేత్తలు

### వాతావరణ మార్పులే కారణమని వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ నీటి వనరుల్లో కరిగి ఉండే ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తోందని నూతన అధ్యయనం హెచ్చరించింది. ఈ పరిణామం భూగ్రహంపై ప్రాణ వ్యవస్థకు అతిపెద్ద ముప్పుల్లో ఒకటిగా పరిణమించే అవకాశం ఉంటుందని అమెరికా శాస్త్రవేత్తల బృందం హెచ్చరించినట్టు 'సైన్స్ అలర్ట్' కథనం పేర్కొంది. వాతావరణ మార్పులు, కర్బన వాయు ఉద్గారాల కారణంగానే ఇలా జరుగుతోందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వేడి నీటిలో తక్కువ ఆక్సిజన్ ఉంటుందని, నీటిలో ఉండే ఆక్సిజన్‌పై ఆధారపడి జీవించే ప్రాణులకు ఇది పెనుప్రమాదమని అధ్యయనం విశ్లేషించింది. అంతేకాదు మనుషులు, జంతువులకు చాలా ముఖ్యమైన వాతావరణంలోని ఆక్సిజన్‌పై కూడా ప్రభావం పడుతుందని పేర్కొంది.

నీటి వనరుల్లోని ఆక్సిజన్ వేగంగా తగ్గడానికి ఆల్గే, బాక్టీరియా కూడా కారణమని శాస్త్రవేత్తలు తెలిపారు. వ్యవసాయ, వినియోగం కోసం వాడే ఫెర్టిలైజర్లు, మురుగు, పారిశ్రామిక వ్యర్థాల రూపంలో సేంద్రియ పదార్థాలు నీటిలో కలుస్తుండడమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. ప్రాణవాయువు ప్రమాదకర స్థాయికి పడిపోతే ఆక్సిజన్‌పై ఆధారపడని సూక్ష్మజీవులు కూడా చనిపోతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

**గ్రహ సరిహద్దుల జాబితాలో చేర్చాలి..**

మనుషుల పురోగతి, సురక్షిత కార్యకలాపాల కోసం భూమి చుట్టూ నిర్దేశించుకున్న 'గ్రహ సరిహద్దుల' (%ూశ్రీఖఅమ్ఖతీఎ దీశీబఅఖతీఱవం%) జాబితాలో ఈ 'ఆక్వాటిక్ డీఆక్సిజనేషన్'ను కూడా జత చేయాలని పరిశోధనా బృందం అభిప్రాయపడింది. ఇప్పటివరకు వాతావరణ మార్పు, సముద్రాల ఆమ్లీకరణ, ఓజోన్ క్షీణత, ప్రపంచ భాస్వరం-నత్రజని వలయాలు, జీవవైవిధ్య తగ్గుదల రేటు, ప్రపంచ తాజా మంచినీటి వినియోగం, భూమి-వ్యవస్థలో మార్పు, ఏరోసోల్ లోడింగ్, రసాయన కాలుష్యం పేరిట మొత్తం తొమ్మిది గ్రహ సరిహద్దులు ఉన్నాయి. భూమిపై తాజా నీరు, సముద్ర జలాల్లోని ఆక్సిజన్ క్షీణతను అదనపు భూగ్రహ సరిహద్దుగా పరిగణించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమిపై జీవ పర్యావరణం, సామాజిక వ్యవస్థల సమగ్రతకు ఈ అదనపు గ్రహ సరిహద్దు ప్రక్రియ ముఖ్యమని వారు పేర్కొన్నారు. ఇతర గ్రహ సరిహద్దు ప్రక్రియలతో పోల్చదగిన విధంగా ఆక్సిజన్ క్షీణత చేరుకుంటోందని వారు వివరించారు.

# కామికా ఏకాదశి ఎప్పుడు.. ఆ రోజు ఏంచేయాలి..

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు పంచాంగం ప్రకారం, ఏకాదశి తిథికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రతి నెలలో శుక్ల పక్షంలో ఒక ఏకాదశి..క్రిష్ణ పక్షంలో మరో ఏకాదశిని కలుపుకుని.. ప్రతి నెలా రెండు ఏకాదశి తిథులు వస్తాయి. ఈ పర్వదినాన శ్రీ విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే ఆషాఢ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే ఏకాదశికి ఉన్న ప్రత్యేకతే వేరు. ఈ ఏకాదశిని కామికా ఏకాదశి అంటారు. శాస్త్రాల ప్రకారం, చాతుర్మాస కాలంలో శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ కాలంలో శ్రీ విష్ణుమూర్తిని తులసీ దళాలతో ప్రత్యేక పూజలు చేయడం, వెన్నతో పాటు మీ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలని పండితులు చెబుతారు. ఈ నేపథ్యంలో 2024లో ఆషాఢ మాసంలో కామిక ఏకాదశి ఎప్పుడొచ్చింది.. శుభ ముహూర్తం, పూజా విధానం ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...





పంచాంగం ప్రకారం, కామికా ఏకాదశి జూలై 30, 2024 సాయంత్రం 04:44 గంటలకు ప్రారంభమవుతుంది. జూలై 31, 2024 మధ్యాహ్నం 03:55 గంటలకు ముగుస్తుంది. తిథి ప్రకారం, జూలై 31 న కామిక ఏకాదశి ఉపవాసం ఉండాలి.

కామికా ఏకాదశి ఉపవాసం విష్ణువుకు అంకితం చేస్తారు. ఏకాదశి నాడు ఉపవాసం ఉంటే పాపాలు నశిస్తాయి. ఈ ఏడాది ఆషాడ మాసంలోని కృష్ణపక్షం రోజున కామికా ఏకాదశిని (జూలై 31)నిర్వహించుకుంటారు. కామికా ఏకాదశి నాడు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల ముక్కోటి దేవతలను పూజించిన ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు.

**పూజా విధానం..**

కామికా ఏకాదశి రోజున సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి తలస్నానం చేయాలి.

అనంతరం ఉతికిన బట్టలు వేసుకుని, ఇంట్లో పూజా గదిని శుభ్రమైన నీటితో శుభ్రం చేయాలి.

ఒక ఎర్రని వస్త్రంపై విష్ణుమూర్తి ఫోటో లేదా విగ్రహాన్ని ప్రతిష్టించాలి.

ఏకాదశినాడు మహా విష్ణువును పూజించాలి.

ఆ తర్వాత శ్రీహరికి పువ్వులు, పండ్లు, తులసిని సమర్పించాలి.

పంచామృతంతో పాటు గంగాజలంతో స్వామివారికి అభిషేకం చేయాలి.

ఇప్పుడు స్వామికి పసుపు, చందనం, పసుపు రంగు పువ్వులు సమర్పించాలి.

అనంతరం నెయ్యితో దీపారాధన చేసి, కామికా ఏకాదశి వ్రతం కథ, మంత్రాలను చదవాలి.

చివరగా హారతి ఇచ్చి పూజను ముగించాలి.

ఈరోజంతా ఉపవాసం ఉండాలి. మరుసటిరోజు ఉపవాసాన్ని విరమించాలి.


శ్రీ మహావిష్ణువు చాలీసాను పఠించాలి. భక్తితో స్వామి వారికి హారతి ఇవ్వాలి.

పెసరపప్పును నానబెట్టి ప్రసాదంగా సమర్పించాలి. ఏకాదశి రోజు ఉపవాసం ఉండి ద్వాదశి రోజు బ్రాహ్మణుడికి భోజనం పెట్టాలి. వారికి దక్షిణ సమర్పించాలి. ఆ తరువాతే ఉపవాస దీక్షను విరమించాలి.

కామిక ఏకాదశి కోరిన కోరికలు నెరవేరే ఏకాదశిగా చెప్పుకుంటారు. ఈరోజున విష్ణువును పూజిస్తే పితృ దేవతలు సంతోషిస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి. కామిక ఏకాదశి చేయడం వల్ల అశ్వమేధ యాగానికి సమానమైన పుణ్యం దక్కుతుంది. విష్ణువు పాద పద్మాలను తాకడం వల్ల ఎంతో మంచిది. కామికా ఏకాదశి వ్రతాన్ని చేసే భక్తులు 'ఓం నమో భగవతే వాసుదేవాయ నమ:' అని జపిస్తూ ఉండాలి.

ఎవరైతే తమ జీవితంలో తెలియకుండా తప్పులు చేస్తారో.. ఎవరైతే తమ లైఫ్‌లో ఇబ్బందులు పడతుంటారో వారంతా కామిక ఏకాదశి రోజున ఉపవాసం ఉండటం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతారు. ఈ పవిత్రమైన రోజున శ్రీహరిని పూజించడం వల్ల మన పూర్వీకులు సంతోషిస్తారని, వారి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. పూర్వీకుల ఆశీస్సులు పొందిన వ్యక్తి జీవితంలో సంపద, ఆనందం, శ్రేయస్సు కచ్చితంగా పొందుతారు. ఈ పవిత్రమైన రోజున పసుపు రంగు వస్తువులను దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే ఈరోజున మీ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి.

# మరో పిల్లల మర్రి.. ఈదమ్మమర్రి.. ఎక్కడుందో తెలుసా..



**హైదరాబాద్ పెన్ పవర్:**పిల్లల మర్రి అనగానే అందరికీ మహబూబ్? నగర్? కు దగ్గరలో ఉన్న మర్రి చెట్టే గుర్తొస్తుంది. కానీ.. అలాంటిదే మన రాష్ట్రంలో మరొకటి కూడా ఉంది. సుమారు రెండెకరాల్లో విస్తరించి ఉన్న ఈ వృక్షాన్ని ఈదమ్మ మర్రి అని పిలుస్తుంటారు. సుమారు రెండు వందల ఏళ్ల వయసున్న ఈ చెట్టు కథాకమామిషు ఏంటో తెలుసుకోవాలంటే ఇది చదవండి.

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కుకునూరులో దన్నె శంకరయ్య అనే రైతు పొలంలో ఉంది ఈ మర్రి వృక్షం. ఈ చెట్టు కింద ఈదమ్మ తల్లి కొలువై ఉన్నదని నమ్ముతుంటారు. దీనికి ఈదమ్మ మర్రిగా పేరొచ్చింది. గతంలో ఈ ప్రాంతాన్ని వాసోర్డ్ అనే స్వచ్ఛంద సంస్థ టూరిస్ట్ ప్లేస్ గా మార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. అందుకు రైతు శంకరయ్య కూడా అంగీకరించాడు. తనకున్న మూడెకరాలను తిరిగి ఎవరికీ అమ్మకూడదనే షరతుతో ఆ సంస్థకు అమ్మాడు. వాసోర్డ్ ఈ స్థలాన్ని కొన్న తర్వాత ఇక్కడ చాలా డెవలప్ చేసింది. లైబ్రరీ ఏర్పాటు చేశారు.

పేద విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టి, అకామిడేషన్ ఇచ్చి చదువు చెప్పించారు. పోలాండ్ నుంచి జగోదా, స్పెయిన్ నుంచి వియోలత అనే ఇద్దరు ఇక్కడికి వచ్చి కొంతకాలం ఉన్నారు. ఇక్కడి స్టూడెంట్లకు పాఠాలు కూడా చెప్పారు. అప్పుడు ఈ ప్రాంతం చాలా డెవలప్ అయ్యింది. ఇక్కడ కొన్ని సినిమాలు, సీరియల్స్ షూటింగ్స్ కూడా జరిగాయి. తర్వాత కొన్ని రోజుల తర్వాత వాసోర్డ్ సంస్థ వాళ్లు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. దాంతో మళ్లీ పాత కథే ముందుకొచ్చింది. ఇంత ప్రాముఖ్యం ఉన్నా ఈ చెట్టును ప్రస్తుతం ఎవరూ పట్టించుకోవడంలేదు. దీన్ని టూరిస్ట్ ప్లేస్ గా మారుస్తామంటేనే దన్నె శంకరయ్య ఈ చెట్టు ఉన్న స్థలాన్ని 'వాసోర్డు' సంస్థకు అమ్మారు. వాళ్లు ఉన్నంతకాలం బాగానే డెవలప్ చేశారు. కానీ.. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు.

ఆ సంస్థ కట్టించిన భవనాల్లోని ఫర్నీచర్, వస్తువులు అన్నీ దొంగలు ఎత్తుకుపోయారు.

**ఈదమ్మతల్లికి శ్రావణమాసంలో బోనాలు..**

ఈ చెట్టు కింద వెలిసిన ఈదమ్మ తల్లికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో భక్తులు సంబురాలు చేస్తారు. ఇదే ఊరికి చెందిన చింతల దామోదర రెడ్డి ప్రతి ఏటా ఈదమ్మ తల్లికి బండి బోనం సమర్పిస్తారు. ఊళ్లో వాళ్లంతా అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. అంతేకాదు ఊళ్లో రైతులు తమ పొలాల్లో పండిన ధాన్యాన్ని మొదటగా తల్లికి నైవేద్యంగా పెడతారు. ఆ తర్వాతే వాళ్లు తింటారు.

**పర్యాటక కేంద్రంగా మార్చాలి....**

ఈ చెట్టు కింద ఈదమ్మ తల్లి ఉందనే కారణంగా ఎండిపోయి కింద పడిన ఈ చెట్టు కొమ్మలను ఎవరూ కాల్చరు. పొయ్యిల కట్టెలుగా కూడా వాడరు. ఈ చెట్టు ఉన్న ప్రదేశాన్ని టూరిస్ట్ ప్లేస్ గా మారిస్తే బాగుండు అంటున్నారు ఆ ఊరి ప్రజలు. ఈ మహావృక్షాన్ని ఆ గ్రామస్తులు అంతా కలసి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నాం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం. దీన్ని ఎవరైనా డెవలప్ చేయడానికి ముందుకొస్తే గ్రామస్తులు అంతా సాయంచేస్తామంటున్నారు స్థానికులు. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. .

## వీకెండ్స్‌లో ఆటో డ్రైవ్ చేస్తున్న మైక్రోసాఫ్ట్ ఇంజనీర్..
## సామాజిక సంబంధాల విలువను తెలియజేసే ఘటన ఇదీ!

ఒంటరితనాన్ని అధిగమించేందుకు వారాంతాల్లో డ్రైవర్ అవతారం

గుర్తించి సోషల్ మీడియాలో షేర్ చేసిన మరో టెకీ

ఐటీ నిపుణుల్లో ఒంటరితనానికి నిదర్శనమంటున్న నెటిజన్లు




**హైదరాబాద్ పెన్ పవర్:**మనుషుల జీవితంలో సామాజిక సంబంధాలు, మాటామంతీ కనుక్కునే వ్యక్తులు ఉండడం ఎంత అవసరమో తెలిపే ఘటన ఒకటి బెంగళూరు మహానగరంలో వెలుగుచూసింది. ఒంటరితనాన్ని భరించలేక ఓ మైక్రోసాఫ్ట్ ఉద్యోగి వారాంతాల్లో ఆటో డ్రైవర్‌గా మారుతున్నాడు. ఒంటరి అనే భావం నుంచి బయటపడేందుకు వేరే ఆప్షన్ లేక ఆటో నడుపుతున్నానని అతడు చెబుతున్నాడు. సదరు సాఫ్ట్‌వేర్-ఆటోడ్రైవర్ స్టోరీని వెంకటేశ్ గుప్తా అనే మరో టెకీ షేర్ చేశాడు. ఆటోనడుపుతున్న సదరు టెకీ ధరించిన హుడి (స్వెటర్) వెనుక మైక్రోసాఫ్ట్ కంపెనీ లోగో ముద్రించి ఉండడాన్ని అతడు గుర్తుపట్టి వివరాలు తెలుసుకున్నాడు.ఈ మేరకు ఎక్స్ వేదికగా సదరు సాఫ్ట్‌వేర్-ఆటోడ్రైవర్ వివరాలను వెంకటేష్ గుప్తా వెల్లడించాడు. "ఒంటరితనాన్ని అధిగమించేందుకు వీకెండ్స్‌లో 'నమ్మ యాత్రి' (ఆటో సర్వీస్ యాప్) నడుపుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను కలిశాను. అతను కోరమంగళలోని మైక్రోసాఫ్ట్ కంపెనీలో పనిచేస్తున్నాడు" అని పేర్కొన్నాడు. కాగా ఈ పోస్టుపై నెటిజన్లు ఆసక్తికరంగా స్పందించారు. అతడి ఒంటరితనం పట్ల చాలామంది సానుభూతి వ్యక్తం చేయగా.. మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

టెక్ పరిశ్రమ పురోగమిస్తుండడంతో టెక్ నిపుణులలో ఒంటరితనం పెరుగుతుందని, ఇది కంటికి కనిపించని సత్యం అని ఓ నెటిజన్ వ్యాఖ్యానించాడు. అత్యంత అధునాతన సాంకేతికత కూడా కొన్నిసార్లు మానవ పరస్పర చర్యను భర్తీ చేయలేదని వ్యాఖ్యానించాడు. మరో యూజర్ స్పందిస్తూ... అతడి మానసిక పరిస్థితి ఎలా ఉందో అతడికే తెలుసునని అన్నాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఇప్పుడు విశ్రాంతి కంటే మానవ సంబంధాలు ముఖ్యమని భావిస్తున్నారని, తాను పని చేసే ఆఫీస్‌లో పనిచేసే ఓ వ్యక్తి ఒంటరితనాన్ని భరించలేక బార్‌లో గడుపుతుంటాడని పేర్కొన్నాడు.కాగా ఆటోలు, టాక్సీలు నడపడం చాలా మంచిదని, కొత్త వ్యక్తులతో పరిచయాల కోసం డ్రైవింగ్ చేసేవారిని తాను విదేశాలలో చూశానని, వారు డబ్బు కోసం పనిచేయరని ఓ నెటిజన్ పేర్కొన్నాడు. కొత్త వ్యక్తులతో పరిచయాన్ని వారు ఇష్టపడతారని అన్నాడు. మరో వ్యక్తి స్పందిస్తూ.. ప్రపంచంలో ప్రతిదాన్నీ అనుసంధానించిన టెక్నాలజీ ప్రపంచాన్ని ఒంటరిగా మార్చిందని వ్యాఖ్యానించాడు.

## మంత్రి పొంగులేటిపై బీజేపీ నేత
## మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు

మంత్రి కంపెనీకి సంబంధించిన చాలా అంశాలు తన వద్ద ఉన్నాయన్న ఏలేటి

యూరో ఎగ్జిమ్ బ్యాంకు కుంభకోణంలో మంత్రి కంపెనీ భాగస్వామి అని ఆరోపణ

పొంగులేటికి మంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రికి సంబంధించిన కంపెనీపై తీవ్ర ఆరోపణలు చేశారు. పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి సంబంధించి చాలా అంశాలు తన వద్ద ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఆయన కంపెనీ యూరో ఎగ్జిమ్ బ్యాంకు కుంభకోణంలో భాగస్వామి అని సంచలన ఆరోపణలు చేశారు.యూరో ఎగ్జిమ్ బ్యాంకు గ్యారెంటీ పొందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలోని బ్యాంకుల జాబితాలో యూరో ఎగ్జిన్ ఉండదని గుర్తు చేశారు. ఇది ఖండాంతరాలు దాటి ఒక దీవిలో ఉన్న ఫైనాన్స్ కంపెనీ అన్నారు. ఆర్బీఐ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా దేశాన్ని, రాష్ట్రాన్ని మోసం చేశారన్నారు. యూరో ఎగ్జిమ్ బ్యాంకు ఇష్టారీతిన పలు సంస్థలకు ఫేక్ గ్యారెంటీలను ఇస్తోందంటూ ఓ ఛానల్లో కథనం వచ్చింది. వార్షిక టర్నోవర్ రూ.8 కోట్లు కూడా లేని సదరు బ్యాంకు వేల కోట్ల రూపాయల గ్యారెంటీలు ఇస్తోందని అందులో ప్రశ్నించారు. అయితే తమపై వచ్చిన కథనానికి సంబంధించి రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని యూరో ఎగ్జిమ్ బ్యాంకు వెల్లడించింది. తమకు బేషరతుగా క్షమాపణలు చెప్పి... సదరు వీడియోలను, పోస్టులను తొలగించాలని ఆ బ్యాంకు డిమాండ్ చేస్తోంది.

# హైదరాబాద్ లో డ్రగ్స్ కలకలం... మత్తుకు బానిసలవుతున్న స్టూడెంట్స్..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. కాలేజీలు,పబ్స్ అన్న తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ డ్రగ్స్ యథేచ్ఛగా వాడేస్తున్నారు యూత్.తాజాగా సిటీలోని పలు కాలేజీల్లో స్టూడెంట్స్ డ్రగ్స్ సేవిస్తుండగా పట్టుకున్నారు అధికారులు. ఉస్మానియా మెడికల్ కాలేజ్, సిబిఐటి, గురు నానక్ ఇంజనీరింగ్ కాలేజ్, ట్రిబుల్ ఐటీ బాసర లాంటి సంస్థల్లో విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడినట్లు గుర్తించారు.ఉస్మానియా హాస్పిటల్ లో ఆరుగురు జూనియర్ డాక్టర్లు గంజాయి సేవిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు పోలీసులు.





గత కొన్ని నెలలుగా డ్రగ్స్ అరికట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, హ్యూమన్ ఇంటెలిజెన్స్ తో పాటు టెక్నికల్ సహకారంతో డ్రగ్స్ మూలాల ను వెంటాడుతున్నామని తెలిపారు అధికారులు. వరుస దాడులతో డ్రగ్ పెడ్లర్స్ లో భయం సృష్టించామని అన్నారు. డ్రగ్స్ కి హాట్స్పాట్ గా మారిన పబ్బులపై నిరంతర తనిఖీ నిర్వహించామని తెలిపారు.నోవటల్ లోని ఆర్టిస్ట్రీ పబ్బుల్లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నామని అన్నారు.కెవ్ పబ్బులో నిర్వహించిన పార్టీలో 52 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహిస్తే 33 మందికి డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.సెలబ్రిటీలు చిరంజీవి, సుమన్, పీవీ సింధు లాంటి వారితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్స్, కాలేజీలు ఆవరణలో స్నిఫర్ డాగ్స్ తో తనిఖీ చేస్తున్నామని, స్కూల్ ఆవరణలో గంజాయి తో పట్టుబడితే జువైనల్ ఆక్ట్ పెడుతున్నట్లు తెలిపారు. సింబయోసిస్ కాలేజీలో 25 మంది విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టుపడ్డారని, వీరితోపాటు వీరి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించామని అన్నారు. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో 15 మంది విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టబడ్డారని అన్నారు. సిబిఐటి కాలేజీలో మరో విద్యార్థి కి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.ట్రిబుల్ ఐటీ బాసరలో కూడా పలువురు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడినట్లు గుర్తించారు. ట్రిబుల్ ఐటీ బాసర కు నాందేడ్ నుండి గంజాయి వస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఇండస్ స్కూల్ తోపాటు సిబిఐటీ చెందిన పలువురు విద్యార్థులు ఈ సిగిరెట్స్ కు అలవాటు పడ్డారని తెలిపారు. పలు పబ్బులలో మైనర్లకు మద్యం సరఫరా చేయకుండా కఠిన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు అధికారులు.

# వర్షాకాలం.. బెస్ట్ ఫుడ్ ఇదే..

**హైదరాబాద్ పెన్ పవర్:**వర్షంలో వేడి వేడి మొక్క జొన్నపై నిమ్మరసం, ఉప్పు, కారం జల్లి తింటుంటే వచ్చే మజానే వేరు. ఈ సీజన్ లో సాయంత్రం అయితే చాలు.. రోడ్డు పక్కనున్న బండి దగ్గర నిలబడి కాల్చిన మొక్కజొన్నను తింటుంటారు. వర్షాకాలంకి పర్ఫెక్ట్ కాంబినేషన్ లో మొక్కజొన్న పొత్తులు ఒకటి ... వర్షం పడుతున్న టైమ్ లో వేడి వేడిగా కాల్చిన మొక్కజొన్న పొత్తులు తింటే భలే ఉంటాది అసలు ఇలాంటి వాతావణంలో మొక్కజొన్న పొత్తు తింటే ఉంటదండి.. అసలు మొక్క జొన్నల పొత్తులను తింటే ఎన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం. . .




మొక్కజొన్న కూడా మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మొక్కజొన్నలో ఇనుము, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు దీనిలో విటమిన్ ఏ, విటమిన్ బి కాంప్లెక్స్ లు కూడా ఉంటాయి. వర్షాకాలంలో రోడ్ల పక్కనున్న తోపుడు బండ్ల మీద వీటిని ఎక్కువగా అమ్ముతుంటారు. అయితే ఇవి టేస్టీగా ఉండటమే కాకుండా.. మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కానీ వర్షాకాలంలో కాల్చిన మొక్కజొన్న పొత్తు తింటే చాలా ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఇమ్యూనిటీ పవర్:** కాల్చిన మొక్కజొన్నను మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. ఇది మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ఈ మొక్కజొన్న పొత్తు తింటే మన రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.

**మలబద్ధకం:** మొక్కజొన్న మలబద్దకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడానికి కూడా బాగా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఎక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాల్చిన మొక్కజొన్నను తింటే మలబద్ధకం నుంచి ఉపశమనం కలుగుతుంది. అయితే దీన్ని మీరు ఉడకబెట్టి కూడా తినొచ్చు.

**మెరుగైన కంటిచూపు:** మొక్కజొన్నలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిని మన డైట్ లో చేర్చుకుంటే కంటిచూపు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఇది కంటి సమస్యలు రాకుండా కూడా కాపాడుతుంది.

**గుండె ఆరోగ్యం:** వర్షంలో కాల్చిన మొక్కజొన్నను తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుందట. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది:** మొక్కజొన్నలో విటమిన్ సి, బయోఫ్లవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫైబర్ వంటి లక్షణాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. మొక్కజొన్నలోని ఈ లక్షణాలు శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి బాగా సహాయపడతాయి.

**బలమైన ఎముకలు :** మొక్కజొన్నల్లో ఫాస్పరస్, మెగ్నీషియం, ఐరన్ వంటి గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఎముకలను బలోపేతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయి. దీనిని తింటే ఆర్థరైటిస్ నొప్పులు కూడా తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**చర్మానికి మేలు:** మొక్కజొన్నలో విటమిన్ ఎ, విటమిన్ సి తో పాటుగా ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మొక్కజొన్నలను తింటే మన శరీరం ఆరోగ్యంగా ఉండటంతో పాటుగా మన చర్మం కూడా హెల్తీగా, ప్రకాశవంతంగా ఉంటుంది.

**క్యాన్సర్ కణాలను నాశనం చేసే గుణం:** క్యాన్సర్లను తరిమికొట్టడంలో కూడా మొక్కజొన్న ఉపయోగపడుతుంది. ఇందులోని ఫెలోరిక్ యాసిడ్ అనే శక్తి వంతమైన యాంటీయాక్సిడెంట్స్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. ఎముకలు దృఢంగా ఉండాలంటే మొక్కజొన్నను కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్పరస్ ఎముకలను గట్టి పడేలా చేస్తాయి.

**చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తుంది:** ఇందులోని ఎన్నో దివ్య గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ఉపయోగపడుతుంది. కిడ్నీ సమస్యలకు చెక్ పెట్టడంలో కూడా మొక్క జొన్న ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని మినరల్స్ కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**పుష్కలంగా ఫోలిక్ యాసిడ్:** మొక్క జొన్నల్లో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త హీనతను తగ్గిస్తుంది. . మొక్క జొన్నల్లో విటమిన్ బీ12 పుష్కలంగా ఉంటుంది. అలాగే ఐరన్ కూడా అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల అభివృద్ధిలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా గర్భిణీలు వీటిని తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.మొక్కజొన్న రోగనిరోధక వ్యవస్థను పెంపొందిస్తుంది. డయాబెటీస్ని మరియు అధిక రక్త పోటును నియంత్రిస్తుందని. దీని నుంచి విటమిన్స్ మరియు మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి

# మోదీ ర్యాంప్ వాక్ చేస్తే ఎలా వుంటుందంటే.. వీడియో పోస్ట్ చేసిన ఎలాన్ మస్క్

**కృత్రిమ టెక్నాలజీ సాయంతో ఎలాన్ మస్క్ ఫ్యాషన్ షో**

**ఒబామా, పుతిన్, కమలా హారిస్, ట్రూడో, బైడెన్, ట్రంప్ తదితరులతో ర్యాంప్ వాక్**

**కండలు చూపిస్తూ స్పేస్ సూట్ లో ఎలాన్ మస్క్**

**సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో**



**హైదరాబాద్ పెన్ పవర్:**నిత్యం వివిధ పనులతో బిజీబిజీగా గడిపే దేశాధినేతలు సరదాగా ర్యాంప్ వాక్ చేస్తే.. ఇది జరిగేపనేనా అని అనుకోవడం సహజమే. అయితే, అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ, కృత్రిమ మేధతో అసాధ్యమైన విషయం ఏముంటుంది? నేతల ర్యాంప్ వాక్ వీడియోను ఇట్టే తయారుచేసిచ్చింది. ఈ వీడియోను ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ట్వీట్ చేయడంతో అదికాస్తా వైరల్ గా మారింది. ఈ వీడియోలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒంటినిండా దుస్తులు, నల్ల కళ్లజోడు, నుదుటన కుంకుమ బొట్టుతో స్టైలిష్ గా కనిపించారు. హుందాగా నేను నడిచొస్తే అన్న రేంజ్ లో చిరునవ్వులు విసురుతూ ర్యాంప్ పై నడిచారు. తరచూ తన చేష్టలతో నవ్వు తెప్పించే డొనాల్డ్ ట్రంప్ ను ఏఐ మరింత ఫన్నీగా మార్చేసింది. ఖైదీలు ధరించే యూనిఫాంలో చేతుల్లో బేడీలు, సీరియస్ లుక్ తో ట్రంప్ ర్యాంప్ ను అదరగొట్టారు. మహిళల దుస్తులతో పుతిన్, ట్రూడో, ఆర్మీ యూనిఫాంలో వీల్ ఛైర్ లో అమెరికా ప్రెసిడెంట్ బైడెన్, బికినీని తలపించే డ్రెస్ లో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ఇలా వచ్చి అలా వెళ్లిపోతారు.

బరాక్ ఒబామాను మాత్రం రంగు రంగుల దుస్తుల్లో, రాజుల కాలం నాటి సైనిక వేషధారణలో.. ఇలా రకరకాల కాస్ట్యూమ్ తో ర్యాంప్ పై నడిపించారు. ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ కూడా ర్యాంప్ పై సందడి చేశారు. ఒళ్లంతా చూపించి, ఆపై స్పేస్ సూట్ ను ధరించిన ఎలాన్ మస్క్ ఠీవీగా నడిచారు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగిన సంగతిని చూపిస్తూ ఆ సంస్థ అధినేత బిల్ గేట్స్ చేతిలో ఓ మానిటర్ ను పెట్టి మస్క్ ర్యాంప్ వాక్ చేయించారు.

## సినీ ఫక్కీలో అడ్డంగా దొరికిపోయిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్






**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా: దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎస్ రాజ మల్లయ్య, సుదర్శన్ అనే వ్యక్తి నుంచి 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కీసర రెవెన్యూ పరిధిలోని బండ్లగూడలో ఓ స్థలం విషయంలో గత కొంతకాలంగా రిటైర్డ్ ఏఎస్పీ సత్యనారాయణకు, సుదర్శన్?కు మధ్య వివాదం నడుస్తుంది. సుదర్శన్ స్థలాన్ని రిటైర్డ్ ఏఎస్పీ సత్యనారాయణ.. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమించినట్లు బాధితుడు చెప్పాడు. ఆ గోడను కూల్చివేసేందుకు కమిషనర్ రాజ మల్లయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ప్రసాద్?లను బాధితుడు సుదర్శన్ ఆశ్రయించగా మున్సిపల్ కమిషనర్ లంచం డిమాండ్ చేశాడు. రూ.50 వేలు ఇచ్చేందుకు ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. గత 15 రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్?కు సుదర్శన్ 20 వేల రూపాయలు ఇచ్చాడు. ఆ తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు సుదర్శన్ నుంచి మున్సిపల్ కార్యాలయంలో 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కమిషనర్ ఎస్ రాజ మల్లయ్య ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఈ కేసులో మున్సిపల్ అధికారుల పాత్ర ఉందని అధికారులను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## ఓహో.. ఏపీ అసెంబ్లీ హాల్‌లో జగన్‌ను రఘురామ పలకరించింది ఇందుకా..!?






**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ హాల్?లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. అసెంబ్లీ హాల్?లో జగన్ భుజంపై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు చేయి వేసి మాట్లాడారు. కనిపించిన వెంటనే 'హాయ్ జగన్' అని పలుకరించారు. 'రోజూ అసెంబ్లీకి రావాలి జగన్' రఘురామ రాజు కోరారు. 'రెగ్యులర్ వస్తాను' అంటూ జగన్ మొహమాటంగా చెప్పారు. 'కచ్చితంగా రావాలి' అని రఘురామ అనడంతో.. 'మీరే చూస్తారుగా' అని జగన్ బదులిచ్చారు. జగన్ చేతిలో చేయి వేసి రఘురామరాజు మాట్లాడారు. తనకు జగన్ పక్కనే సీటు వేయించాలని పయ్యావుల కేశవ్?ను రఘు రామకృష్ణ రాజు కోరారు. తప్పనిసరిగా అంటూ కేశవ్ లాబీల్లో నవ్వుకుంటూ వెళ్ళారు. ఇద్దరు ఎమ్మెల్యేలు అసెంబ్లీ హాల్ లో కలిసి మాట్లాడుకోవడం కొత్తేం కాదు. అందులో పెద్ద వింతేమీ లేదు. కానీ.. ఏపీ మాజీ సీఎం, పులివెందుల వైసీపీ ఎమ్మెల్యే జగన్, ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణ రాజు మాట్లాడుకోవడం మాత్రం ఆసక్తికర పరిణామమే. అందుకు కారణాలు లేకపోలేదు.

2019లో వైసీపీ ఎంపీగా గెలిచిన రఘురామ కృష్ణ రాజు ఆ తర్వాత వైసీపీకి దూరం జరిగారు. వైసీపీలోనే ఉంటూ, ఎంపీగా కొనసాగుతూ ఆ పార్టీ అధినేత జగన్?పైనే విమర్శలు చేసేవారు. జగన్, విజయసాయిరెడ్డి, సజ్జల.. ఇలా వైసీపీలో కీలకంగా ఉన్న నేతలందరినీ రోజూ విధిగా విమర్శిస్తుండేవారు. అప్పట్లో రఘురామను అరెస్ట్ చేయడం, పోలీసులు కొట్టారని ఆయన దెబ్బలు చూపిస్తూ చెప్పడం.. ఇలా రఘురామ వర్సెస్ జగన్ తీరులో ఒక పెద్ద ఎపిసోడే నడిచింది. జగన్?పై ప్రతి నిత్యం విమర్శల బాణాలు ఎక్కుపెట్టడంతో టీడీపీ అభిమానులు రఘురామను హీరో రేంజ్?లో ఎలివేట్ చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా రఘురామ టీడీపీలో చేరారు. ఉండి నుంచి ఎమ్మెల్యేగా టికెట్ దక్కించుకున్నారు. ఉండి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

వైసీపీ ఘోర ఓటమిని కళ్లారా చూసి, చెవులారా విని తరించిన రాజకీయ ప్రముఖుల్లో రఘురామ కృష్ణ రాజు ముందు వరుసలో ఉంటారు. ఏపీ ఎన్నికల ఫలితాల అనంతరం ఏపీ శాసనసభ స్పీకర్?గా రఘురామకు అవకాశం ఇవ్వాలని టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాను హోరెత్తించారు. అసెంబ్లీలో రఘురామను జగన్ "అధ్యక్షా" అని పిలిస్తే ఆ దృశ్యాలను చూడాలని ఉందని ట్విటర్?లో తమ అభిప్రాయాన్ని కొందరు టీడీపీ అభిమానులు వ్యక్తం చేశారు. అభిమానుల మనోభావాలకు తగ్గట్టుగా స్పీకర్?ను ఎన్నుకునే పరిస్థితి ఉండదు కాబట్టి రఘురామకు అవకాశం దక్కలేదు. ఏపీ అసెంబ్లీ స్పీకర్?గా అయ్యన్నపాత్రుడు బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.